


# రత్తమ్మ కళ్ళు

గూట్లో ఉన్న పాత అద్దంముక్క చేతిలోకి తీసుకుంది రత్తమ్మ. వెలుతురు కోసం గుడిసె బయటికి వచ్చింది. అద్దంలో తన ముఖం చూసుకుంది.

కళ్ళనిండా కాటుక పెట్టుకుంది రత్తమ్మ! మావ చూస్తే మురిసిపోతాడు! 'ఇయాల మరీ బాగాకుదిరింది కాటెట్టుకోడం. మావ నిజంగానే మురిసిపోతాడు!'

దడిదగ్గిర చప్పుడైంది. అటువైపు చూసింది రత్తమ్మ. మావే! కళ్ళింకా మావకి చూపించకూడదు అన్నీ కాసేపేడిపించాల!

ఒక్క గెంతులో గుడిసెలోకి వెళ్ళిపోయింది రత్తమ్మ. మావ తరువు కొస్తాడనుకుని చంటాడు నిద్దరోతున్న గుడ్డ ఉయ్యాలలో తన ముఖం కప్పేసుకుంది! మెల్లిగా వెనక్కి తిరిగి చూసింది. మావ రాలేదు!

బైటనులకమంచంమీదే కూలబడ్డాడు! ఐతే కోపం వచ్చింది రత్తమ్మకి! గుబగుబా గుండెకొట్టుకుంటూ బైటికి వచ్చింది. మావేదోలాగున్నాడు! రెండు కళ్ళూ చేతుల్తో కప్పుకున్నాడు! వాడి ఎదర కూర్చుంది రత్తమ్మ.

"ఏం, మావా? ఏంటయింది?!" జాలిగా అడిగింది.

రత్తమ్మకళ్ళల్లోకి చూశాడు రంగన్న. కళ్ళనిండా కాటుక పెట్టుకుంది రత్తమ్మ!

రత్తమ్మెంతో అందంగా కనిపిస్తోంది! రత్తమ్మ

సాలా ఉషారుగుంది! దాని కెలా సెప్పాల?

బుర్రకిందికి వాల్చేసుకున్నాడు రంగన్న. "మేస్త్రీ వాగన్న నన్ను పనిలోంచి తీసేసినాడు! రేపు నుంచి నాకు కూలీ రాదు! కారనం నేకుండానే తీసేసినాడు. ఏం తప్పు చేశానంటే సెప్పనంటున్నడు!"

రత్తమ్మగుండె గతుక్కుమంది! ఎందుకు తీసేసి వాడో తనకు తెలుసు!

ఎదవ సచ్చినోడు! అనుకున్నంత పనీ చేసేసినాడు!

రత్తమ్మ రక్తం ఉడికిపోయింది. "నూ బయపడకు మావా! గడ్డి గోసి నే సంపాయిత్తాను! మనిద్దరం ఆయిగుండడం మేస్త్రీ నాగన్నకి గిట్టడం లేదు!"

రత్తమ్మకళ్ళు చింతనిప్పుల్లాగయ్యాయి! రత్తమ్మ కళ్ళెక్కడికో చూస్తున్నాయి!

రంగన్నలో చైతన్యం కలిగింది! లేచి నిలబడ్డాడు. రత్తమ్మ బుజాలు పట్టుకున్నాడు. "గొల్లపేటోళ్ళందర్నీ గాడని నన్ను పెక్కేదేవని ఆ ళ్ళందరికీ నా మీద యీసు! ఏడవనియ్! ఆళ్ళందర్నీ ఏడవనియ్! ఆళ్ళేడిసే కొద్దీ నువ్వందంగుండు! నీ కళ్ళు నన్నే నూడాల!"

రోజు కూలీ రాపోతే బ్రతుకెలాగ వెళుతుందో అన్న భయం కలిగించిన ఆవేశం అది! అది రంగన్న కొక్కడికే తెలుసు! రంగన్నగుండె బరువెక్కింది! అతని కళ్ల వెంట రెండు నీటిచుక్కలు రాలి రత్తమ్మ బుగ్గల మీద పడ్డాయి.


* * *

గడ్డిమోపు నెత్తిమీద పెట్టుకుంది రత్తమ్మ! "ఎంత ఉన్నా ఆ యేడాకులెత్తి నీ కెలాగా దీరదు! మా సెడ్డదిన్నావు గాని, నడు నడు! మెట్ట దిగేసరికవుద్ది మన పని! సీకటడిపోతంది!" బలుసాకు తింటున్న తన మేక (పేరు, రావుడు.) ని సుందరించింది.

"రావుడు" కదల్లేదు! రత్తమ్మకి కోపం వచ్చింది. "నీ గ్గాదేటేస్ సెబుతుంట!" పక్కనున్న ముళ్ళకంప కాలితో తీసి చేతికందించుకుంది.

రావుడు కొంచెం భయపడింది.

మరో పాద దగ్గిరికి పరిగెత్తింది.




రత్తమ్మ అలిసిపోయి ఉందని దానికి తెలీదు! రత్తమ్మ పొద్దుటినించి ఏమీ తినలేదని దానికి తెలీదు! ఆమె గడ్డిమోపు అతి కష్టంమీద మోస్తూందనికూడా దానికి తెలీదు! రత్తమ్మని చూస్తే ఆటతప్ప మరేమీ దానికి తెలీదు!

"ఇదిగో రావుడూ! నాకు సిరాకెత్తించకు. నాగ్గేనా కోపం వత్తే అసల్నిన్నింటికి దీసికెళ్ను! సీకట్లో దుగ్గాడెల్నానికి బదులు రాయికంపా డెల్తావు! మా బాగా దొరికేవని నిన్ను కైమా జేసుకుంటారక్కడోళ్ళు!" రావుడు కదలక పోడం రత్తమ్మకి చిరాకెత్తించింది.

వాటంచూసి, దానిటోక పట్టుకుంది!

గంగమ్మ చేతిలోంచి తప్పించుకుని గబగబా మెట్ట దిగేసింది రావుడు! మెట్ట దిగువున కాలు జారి పుంత గట్టుమీదున్న బొమ్మచేవుడు డొంకలో చిక్కుకుంది. కదల్లేక గింగిరా కొట్టుకుంది. జాలిగా వెనక్కి తిరిగి చూసి "మే!. . ." అంది.

"అయ్యో నా రావుడే!" అనుకుంటూ గబగబా మెట్ట దిగింది రత్తమ్మ! రావు సికున్న ఓపికలో సగం కూడా తనకు లేదని మెట్ట దిగాక గాని రత్తమ్మకి తెలీలేదు!

"శనిముండాదాన్ని! నిన్ను డొంకలోకి తోసేశాను! నా రావుడే! నీ కెన్ని ముళ్ళు గుచ్చాపోయాయే!" గడ్డిమోపులో ఉన్న కొడవలి తీసి డొంక నరికింది రత్తమ్మ. ఒక్క గంతులో పుంతలో కురికింది రావుడు! రత్తమ్మ కాళ్లను పెనవేసుకొని తనకు కలిగిన బాధను వ్యక్తం చేసుకుంటూ "మే!. . ." అని అరిచింది.

రత్తమ్మ కళ్లంట నీళ్లు తిరిగాయి. గడ్డిమోపు కింద పడేసి రావుణ్ణి కౌగలించుకుంది. "నే సచ్చిపోయాను రావుడూ! ఇంటెల్నాక తాసం ఆడిత్తాలే! తగ్గిపోద్ది! ఏడేకురావుడూ! ఏడేకు!"

రావుడి బాధంతా తగిపోయింది! శరీరం అంతా ఒక్కసారి విదిలించుకుని, ఒంటరిగాని ముందుకు గంతేసింది.

గడ్డిమోపు నెత్తిమీద పెట్టుకుంది రత్తమ్మ! ముందర రావుడూ, వెనకాల రత్తమ్మా నడుస్తున్నారు.

అగ్గి రాజేసుకునీ యాలయిపోయింది. పాడురావుడా! లీసంజేసేసింది!

పెద్దకాపుగారింటో గడ్డిమోపడేసి, డబ్బుల్తీసు కోవాల! కోటయ్య దుకాణంకాడకెల్లి బియ్యం గొనుక్కోవాల! ఇంటికెళ్లి అగ్గి రాజేసుకుని మావకి వండిపెట్టాల! అవతల గుండడే వేదుత్తున్నాడో యేంటో!

* * *

రత్తమ్మ చేతిలో రూపాయి పడేస్తూ "మేక నీదేనేటే!" అన్నారు పెద్దకాపుగారు.

"సిత్తం బాబయ్యా!" చేతులు నులుపుకుంది రత్తమ్మ!

"ఎల్లుండి మనూరుకి మినిస్టరుగారొత్తన్నారు. మణిసినంపిత్తాను. మేకనంపు. ఏదో ధర సూసుకుందాంలే!"

రత్తమ్మ గుండెలుగతుక్కుమన్నాయి! మనిషి వెలవెల పోయింది! ఎదురుగా ఉన్నది పెద్ద కాపుగారు! ఆయన మాటకి తిరుగునేదు! రావుడివేపోసారి జూసింది రత్తమ్మ! ఇంటిదగ్గిర చంటాడు జ్ఞాపకం వచ్చాడు!

అందం కళ్లలోనే ఉంటుంది. కాటుకతీర్చిన కళ్లు మరీ అందంగా కనిపిస్తాయి. పేదరికం అందాన్ని మింగదు. కాని అందమైన కళ్లను చూచి వరించిన మనసు, మనిషిని మాయలో ముంచుతుంది. అందమే శత్రువై సుఖాన్ని దూరం చేస్తుంది. మగనాలి పేద అయినా, గుణం గొప్పది కావచ్చు గదా!

తేసిపైత్యాలా తిప్పుకుని పెద్దకాపుగారి వైపు చూసింది! "కాదండి బాబుగారు! మరి గత్తేనండి. ఇంటికాడ నంటోడికి పాలు సాల్తల్లేదండి. అడికి దీనిపాలే పోత్తన్నాను. దీన్నమ్మేత్తే గుదరదండి!"

"చంటాడికి మేకపాలెందుకే! గేదెపాలిప్పిత్తా, రోజా మా ఇంటికొచ్చి పట్టికెళ్లు!" బుర్రమీసం దువ్వుకుని చంకలో కర్ర నేలకానించారు పెద్దకాపుగారు.

"అదిగాదండి బాబయ్య! మా జాతోళ్లకి మేకపాలే మెరుగండి! అయినా రావుడంటే నాకు పేణం బాబు!" రత్తమ్మ కళ్లంట నీళ్లు కారేయి. "నా సెల్లెలు పోయిన్నాడే రావుడుట్టిందండి! ఆ యేట్నించి ఇదే నా సెల్లిలండి! అలాటి పన్లకి నా రావుణ్నియ్యలేనండి! దండాలు బాబయ్య! మన్నించండి!"

"ఓసి నీ తస్సాదియ్యా! అది నీ సెల్లెలేంటే!..."

పెద్దకాపుగారింకా ఏమిటో అంటున్నారు! వినిపించుకోకుండా అక్కణ్ణించి గబగబా వచ్చేసింది రత్తమ్మ! రావుడామె వెనక్కాలే వచ్చేసింది.

కోవటయ్య కొట్టు దగ్గిర కెళ్లి బియ్యం కొనుక్కుని ఇంటిదారి పట్టింది రత్తమ్మ.

కోవటయ్యకి మరీ కరువెక్కువై పోతంది! రోజు రోజుకీ బియ్యం తగ్గించేత్తన్నాడు! సరిగా దింటే ఈ బియ్యం మావకే సాలవు!

ఎదవ సచ్చినోడామేస్త్రీగాడు! అది కొత్త తగలెయ్య! మావని మళ్లా పన్లోకి తీసుకోడంట!"

గొల్లపేటంతా దాటుకుని తన గుడిసె చేరిన గంగమ్మకి ఆకలిఏడ్పుతో ఆహ్వానం ఇచ్చాడు తన రెండేళ్ల చంటాడు! మావ రంగన్న వాణ్ణి ఊరుకోబెట్ట లేక తంటాలు పడుతున్నాడు.

"ఇంటికాడ నే లేపోతే ఇలాగే నేటి యేడిపించుకోడం! కోవటయ్య నడిగి ఓ బిస్కత్తేనా పెట్టకూడదంటారా? ఏ దిల్లగియ్యి!" కొడవలి చూరులో దోపి చంటాణ్ణి చంకలోకి తీసుకుంది రత్తమ్మ!

రావుణ్ని దడికి కట్టేసి, అమాయికంగా రత్తమ్మ వేపు చూశాడు రంగన్న.

రత్తమ్మకళ్లు లోతుకి పోయాయి. నీరసంగా ఉన్నాయి!

రత్తమ్మ సిక్కిపోతంది!

దాని సంపాదనమీదే తను బతుకుతున్నాడు. సిగ్గులేనోడు!

ఎర్రగా బుర్రగా ఉండే రత్తమ్మ నల్లబడి పోతంది ఆ ఎదవ మేస్త్రీగాడు తనకు పనివ్వడు!

ఏదో ఆలోచన తట్టి గబగబా రత్తమ్మ దగ్గిరికి వచ్చాడు రంగన్న! "ఒసే రత్తి! ఓ పని జేత్తేనో!" అంటూ రత్తమ్మ పక్కన చతికిలబడ్డాడు!

"ఏటది!" అన్నట్టుగా రంగన్నవంక జూసింది రత్తమ్మ!

"రావుణ్ని అమ్మేత్తే వంద రూపాయలొత్తాయంట!"

పిల్లాణ్ని రెండో వేపుకు మార్చుకుంది రత్తమ్మ "ఛీ ఎదవబుద్ధి నువ్వూను! మా పెద్దాలోసించేవు గాని నువ్వు గమ్మునుండు. నా పీకలో పేణం ఉండగా నువ్వు రావుణ్నమ్మడానికిల్లేదు! డబ్బుకోసవాని నా సెల్లెల్నమ్మేసుకున్నాం! ఆళ్ల సేతుల్లో నా సెల్లెలు సచ్చింది కాని డబ్బేనా మనికి మిగిలిందేటి! అది సచ్చిపోయిన్నాడే రావుడుట్టింది! దీన్నమ్మితే నా మల్లీ అలాగే అవుద్ది! వంశం నాశనమవుద్ది! ఇలాటి ఎర్రికూతలు మరెప్పుడూ కుయ్యబోక!"

రంగన్న చల్లారిపోయాడు! "పోనీలే రత్తి! కోప్పడకు అది నీ సెల్లెలన్న సంగతి మర్చిపోయాను!"

తనకు పనీలేదు తిండీ లేదు!

ఏమీ తోచక లేచి కూర్చున్నాడు రంగన్న! ఆ మేస్త్రీగాడింక తనకి పనివ్వడు. ఆ ఊళ్లో మరో పనిలేదు. గడ్డికొయ్యడం రత్తమ్మే సెయ్యాలి గాని తనకి సేతగాదు! సాలీసాలని తిండితో తనగ్గూడా ఓపిక తగ్గిపోతంది! రోజులిలా నడుత్తాయో, ఏంటో?

దొరకని సమాధానం కోసం వెతుకుతున్నాడు రంగన్న.

పాలముంతతో వంటపాకలోకి పోతున్న రత్తమ్మ ఓ సారి మావకేసి జూసింది! అది వాలకం సూత్తే తనకి బయమేత్తంది!

దానిమీద పాలముంత పెట్టి, చంటాణ్ణి తెచ్చి ఒళ్లో వేసుకుంది.

మావ! చిక్కిపోతున్నాడు! కుంగిపోతున్నాడు! తను తెచ్చే సంపాదనమీద బతుకుతున్నాడని సిగ్గుపడిపోతన్నాడు! ఎక్కడికేనా పారిపోతాడేమో? గుడిసె వదిలి ఎక్కడికీ ఎల్లడంమానేశాడు! కచేరీకాడ కెళ్లి

# గాంధీజీ సూక్తులు



## సిసలైన కాంగ్రెసు వ్యక్తి

సిసలైన కాంగ్రెసు వ్యక్తి నిజమైన సేవకుడు. సేవించటమే అతని నిరంతర ధ్యేయం. అతను సేవల్ని కోరడు. స్వవిషయంలో అతను అల్పసంతోషి. చివరి స్థానం ఆక్రమించటంలో అతను ఎల్లప్పుడు సంతృప్తి చెందుతాడు. అతనికి మత, రాష్ట్ర విభేదాలు ఉండవు. అతని దేశమే అతని పరమావధి. లౌకికవాంఛల్ని అతను పరిత్యజించాడు. మృత్యువంటే భయంలేదతనికి. అందుచేతనే అతను సాహసి. అతను సాహసవంతుడు కనుకనే ఉదారుడైనాడు. నమ్రత కలిగినవాడు కనుకనే క్షమించగలడు. అతనికి తన అశక్తత, పరిధి బాగా తెలుసు.

* [illegible] *

'ఎర్రిమావ! ఏపకాయంత ఎర్రి అంటే అదేమరి!' అనుకుంది రత్తమ్మ! !

* * *

"నువ్వు బయపడకు రావుడూ! నిన్ను కైమా జేసుకుందామని జూత్తన్నారీ ఊరాళ్లు! నేనుండగా ఆ పని జరగనివ్వనులే!" పాలు తీయడానికి మేక దగ్గిర కూర్చున్న రత్తమ్మ దాని వీపుమీద ఆప్యాయంగా దువ్వింది.

పక్క గుడిసెలో బుల్లెయ్య అప్పుడే పనిలోంచి వచ్చినట్టున్నాడు! ఆడికి బుల్లెమ్మ నీళ్లోత్తంది! సరసాలాడుమంటన్నట్టు వాళ్లిద్దరూ!

వాళ్ల కులాసామాటలు నులకమంచంమీదున్నది రంగన్నకి కూడా వినిపించాయి!

పక్కింటి బుల్లెయ్యలా గుషారుగుండడానికి ఆడికిలా కాసేపు రేడియో ఇని రారాలంటే యిన్ను! గొల్లపేటోళ్లంటేనే ఆడి కసయ్యం పట్టుకుంది! దాంటో ఆడి తప్పేం లేదు! గొల్లపేటోళ్లంతా అలాటోళ్ళు మరి!

ఆ మేస్త్రీ నాగన్న కర్కోటకుడు! ఎదవసచ్చినోడు. ఆడికి తనమీద కన్ను! తనందంగా ఉంటాదని, తనకీ మావకీ సరిపోదనీ కబురంపుతున్నాడు! ఆడిదగ్గిర కొక్కసారేనా గాని తనెళ్తేగాని మావకి పనివ్వడంట! గొల్లకులంలో తప్పబుట్టేడు. ఎదవనాకొడుకు! తను ఎర్రగుంటాదని ఏదో అనుకుంటున్నాడు. నిప్పులాటిదని తెలీదాడికి!

పాలు పొంగి గాలిలో పడ్డదాకా తనెక్కడుందో తెలీదు రత్తమ్మకి!

* * *

అర్ధరాత్రి అయి ఉంటుంది!


గొల్లపేటంతా చాలా సేపయి సర్దు మణిగింది!

ఆ రాత్రి పస్తు పడుకున్న రత్తమ్మకి నిద్ర

శ్రీ ద్విభాష్యం

స్టీం ప్రెస్సింగ్‌తో మీ ట్రౌజర్ల
మడతలు నిర్దుష్టంగా
వేసుకొనండి
మీ గుడ్డలు మాకు పంపండి
ఫాషన్స్ [రిజిష్టర్డ్]
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్
హైదరాబాద్ - సికింద్రాబాద్
అంతటా బ్రాంచీలు కలవు
2 A.A.

ఉచితము ! ఉచితము !!
తెల్లమచ్చలు
మా ప్రఖ్యాతివహించిన 'దాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్ల మచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం. నుండి ప్రఖ్యాతి వహించి యున్నది. మూడు రోజులు వాడినంతనే మచ్చల తెలుపుతనం, కొన్ని రోజులలో సమూలంగా నాశనము చేయగల శక్తి కలిగియున్నది. ఉచితంగా ఒక పాకెట్ మందు యివ్వబడును. నకలును చూచి మోసపోకండి.
WESTERN INDIA CO. (V.N.)
P.O. Katrisarai (GAYA)

ఇంకా పొడుగు ఎదగండి

నూతన శాస్త్రపద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి. ఆరోగ్యవంతులవండి. స్త్రీ పురుషులకు ఎల్లరకు అనువైనవి. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఎంతమాత్రంలేదు. వివరములు ఇంగ్లీషులోగాని తెలుగులోగాని ఉచితం.
TOTAL HEALTH,
283, Azad Market (AVP), Delhi-6.

వాయిదాలమీద ట్రాన్సిస్టర్

రు. 320/-ల ఖరీదుగు ప్రపంచ ప్రసిద్ధమైన "టెలి-క్వీన్" 3 బాండ్ల అఖిల ప్రపంచ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను రు. 10/- అల్పమొత్తపు నెలసరి వాయిదాలమీద పొందండి. వెంటనే వ్రాయండి.
ATLASCO (APVW)-22),
P O. Box 1329, Delhi-6.

పట్టడం లేదు. చంటాడు అప్పటిదాకా ఏడిచి అప్పుడే పడుకున్నాడు. వర్షం హోరున మొత్తి, తగ్గిపోయింది. లేచి కూచుంది రత్తమ్మ. నులకమంచం మీద మావ ఎర్రోళ్ళా పడుకున్నాడు!

చంటోడు మల్లా లేత్తే ఏం బెట్టాలో ఏవో? తన దగ్గిరో సుక్క పాలుకూడా లేవు! కోవటయ్య బిస్కత్తు లివ్వనంటున్నాడు.

ఎదవసచ్చినోడా మేస్త్రీగాడు!

మల్లీ కవురంపేడు!

ఏది యేవయ్యింది. మావని మాత్రం మోసం జెయ్యకూడదు!

మావ ఉత్త ఎర్రోడు!

రత్తమ్మకి నీరసం వచ్చింది. గుండెల్లోనొప్పెట్టింది.

ఎన్నాళ్ళిలా గెళ్ళాలో ఏవో!

ఇంకో ఊరు పోదామంటే వద్దంటాడు మావ! అయ్యిచ్చిన గుడిసొదులుకుని ఎల్డం ఇట్టంలేదంటాడు!

రావుణ్ణికూడా అమ్మేసేలాగున్నాడు మావ! ఎంత సెప్పినా ఇనేలా లేడు! ఎంతగాదన్నా ఇంటికాడేగాదేటి యజమాని! ఆడిమాటే నెగ్గద్ది! ఆడి కడుపాకలి ఆడిది! రావుణ్ణింకమ్మేత్తాడు! అయినా మాత్తరం ఆ కూడెన్నాళ్ళు తింటాడు! మళ్ళీ మామూలే! బొత్తిగా నీరసబడిపోతన్నాడు! ఏ రోగం అంటుకుంటదో!

రావుడు సచ్చిపోతే తను సూడలేదు! అది తన సెల్లెలు!

సంటోడు సిక్కిపోయాడు! ఏ రోగం వచ్చిందో తెలీదు! కాళ్ళు సన్నబడిపోయాయి. బొజ్జ పెద్దదయిపోతంది! రాజులాగుండే గుంటడు పీనుగులాగయిపోతన్నాడు! పాపం ఆడు మాత్రం ఏం జేత్తాడు! ఆకలి తీరితేగా!

తన్ను గురించిఅందరెందుకు బాధపడాల?

తన కళ్ళందం గుండపోతే మావ కింత కట్టం వచ్చిపడేది కాదు!

ఒప్పుకుంటేనో?

చీ! ఎదవాలోచన!

ఆకాశంలో మెరుపు మెరిసింది!

రత్తమ్మ బుర్రలో ఏదో మెరిసింది!

* * *

"మేస్త్రీ నాగన్న నిన్ను రమ్మంటున్నాడు!" పక్కింటి బుల్లెయ్యమాటలు విని గబుక్కున నులకమంచం మీంచి లేచి కూచున్నాడు రంగన్న!

"నన్నా!" ఆశ్చర్యంగా అడిగాడు.

"అవునేస్! నిన్నే! పనిప్పిత్తాడంట. గేంగుమేనువని! ఆపీసరుగా రియాల తుని వచ్చినారంట!. అక్కకిడి నిన్ను దీసికెళ్లి పనిప్పిత్తాడంట!"

"కాయ్ నా సామిరంగ! నా గురించాడంత కట్టపడ్డంగూడానా? !"

"ఎవ్రడీడు! నీతో నా కేలాకోలమేటెహె! ఒత్తావా, రావా! ఉన్నపళంగా ఈడుచుకు రమ్మన్నాడు! బండికి లైమౌతందంట!"

రంగన్న సంతోషానికి మేరలేదు! పంచి బిగించి కట్టుకున్నాడు. తలపాగా సవిరించుకున్నాడు!

"మేస్త్రీ నాగన్నకి నా మీద దయ గల్గింది. నాకు పనిప్పిత్తాడంట. నే ఎళ్లొత్తానే రత్తీ!" అంటూ వంటపాకలోకి ఓ కేక వేసి ఒక్క దూటులో వీధిలోకి వెళ్లిపోయాడు రంగన్న!

వాడు వెళ్లిన దార్ని అదేపనిగా రెండు నిమిషాలు చూసింది రత్తమ్మ! రెండు కళ్లనుంచీ రెండు నీటిచుక్కలు రాలి, ఒళ్లో ఉన్న చంటాణ్ణి తడిపాయి!

* * *

"రత్తీ! నాకు పని కుదిరిపోయింది! మేస్త్రీ నాగన్నకి ఇప్పుడు నే నంటే మా పెద్ద పేమలాగుంది! నెల కొంద రూపాయలిత్తారంట!. . . పనేంటో దెల్సా?. . . రైలుపట్టాలమ్మటే బడిమేకులు కొట్టుకుంటూ ఎల్లడం! ఇంతాముందు పనికంటిదే బాగుంటది. ఇవతల అన్నారంకాణ్ణుంచి అవతల గొల్లపోలు దాకా రైలుబడ్డీలన్నీ మన పూచీయే! మేకెక్కడొదులు గున్నా దాని పని పట్టేనన్నమాటే!"

. . . . . . . . . . . .

"ఏయే మాట్టాడవ్! ఇయాల్నుంచి నువ్వుగడ్డి కొయ్యడానికెల్లాగోడద్దెలుసా! అంతా మన సంపాదనే!" గుండెలమీద చెయ్యేస్తూ చెప్పేడు రంగన్న!

తలపాగా మెలిపెట్టేడు!

ఆమె మెళ్లో చెయ్యేశాడు!

"నా సంపాదన తిండానికి నీ కిట్టం లేకపోతే నీ సంపాదన మాత్రం నే దింటాననుకున్నావేటి? రత్తమ్మ అంత ఎర్రిదేవీ గాదుమావా! నీ సంపాదన నువ్వే తిందూగాని!" అతని చెయ్యి విదిలించుకుంది రత్తమ్మ. వంటపాకలోకి పారిపోయింది.

తెల్లబోయాడు రంగన్న!

* * *

"మా మావ కియాల జీతం ఒత్తది కోవటయ్యా! నీ బాకీ అంతా రేపు దీర్చేత్తాడు! ఈ సామానొక్కటే ఇచ్చెయ్యి. ఇంకా మళ్లా నిన్నెప్పుడూ అరువడగను!"

"మావకి పనొచ్చిన కాణ్ణుంచి మా ఇదిగా ఉంది రత్తియవ్వారం! బాకీ అంతా తీర్చేత్తాడంటన్నా! ఎంతేటి ఆడి జీతం?"

"అదంతా నీ కెందుకయ్యా! బిస్కత్తుపొట్లం ఇత్తెయ్యి! లేపోతే నేపోతా!"

"ఓసి నీ తస్సాదియ్యా! పిల్లతల్లివైనా నీ పొగరలాగే ఉందే! పట్టుకెళ్ళు పట్టుకెళ్లి! బాకీ రేపు తీర్చకపోయేవో, నీ పనిబట్టేనే!" రత్తమ్మచేతిలో బిస్కట్టు పేకెట్టుంచాడు కోటయ్య!

* * *

రెండు రావాకులు రావుడునోట్లోపెట్టింది రత్తమ్మ! ఎంత ఆపుజేసుకుందామనుకున్నా కళ్లమ్మట నీళ్ళు తిరక్క మానలేదు! రావుణ్ణి కాకలించుకుని రెండు నిమిషాలు కళ్ళు మూసుకుంది.

కోచీవచ్చే టైమౌతోందని జ్ఞాపకం వచ్చింది!

పైటచెంగుతో కన్నీళ్లు తుడుచుకుని అక్కణ్ణుంచి లేచింది.

పక్కింటి బుల్లెమ్మగారింట్లో చంటాణ్ణి అప్పజెప్పింది. "మావకి తెల్సినాడెవడో ఇయాల నాలుగు గంటల కోచీకి డ్రైవరుగా వత్తన్నాడంట. మావని

(తరువాయి 62 వ పేజీలో)

ఇంజిన్లో రెక్కించుకుండాడంట! మాావియాల ఇంజిన్లో వత్తాడు. సూడ్డానికి నన్ను గేటుకి రమ్మన్నాడు. ఎల్తన్నాను. గుంటణ్ణి కొంచెం సూసుకో! ఏడిత్తే ఈ బిస్కత్తు లెట్టు!'' బిస్కట్టు పేకెట్టు బుల్లెమ్మ చేతిలో ఉంచింది.

ముందుకు పోబోయిన రత్తమ్మకేదో జ్ఞాపకం వచ్చింది. చంటాణ్ణి మరోసారి చంకలోకి తీసుకుని ముద్దెట్టుకుంది. తనివితీరా కౌగలించుకుంది. తిరిగి వాణ్ణి బుల్లెమ్మచేతుల్లో ఉంచుతూ ''ఆడికి నే నంటే పేణం! నన్నొదిలుండలేడు!'' పొంగుతూ వచ్చే దుఃఖాన్ని అతి ప్రయత్నంమీద ఆపుచేసుకుంది.

బుల్లెమ్మ ఆశ్చర్యపోయింది! ''ఇదేంటక్కా! ఎక్కడికో ఎల్లిపోతన్నట్టేడుత్తావేటి? మళ్లీ ఓ అరగంటలో వచ్చెయ్యవూ! ఆడేడిత్తే నే జూసుకుంటాలే! నువ్వెల్లిరా. కోచికి టైమౌతుంది.''

ఊరుచివర రావిచెట్టు గ్గిరకెళ్లింది రత్తమ్మ! చుట్టూ ఎవరూ లేదని నిర్ధారణ చేసుకుని సాష్టాంగ పడింది చెట్టుమొదలు దగ్గిర.

''తల్లీ నే జేసిన పని నాకు తెలుసు. ఆ యెదవకి తెల్సు. మల్లా నీకు దెల్సు. ఒద్దనుకుంటూనే ఈ ఎదవపనికి తెగించాను. ఆ మాటకొత్తే ఈ పని నే జేసింది కాదు! నువ్వే చేయించావు. మాావ ఉత్త అమాయికుడు! ఆ నాటినుంచీ మళ్లీ మాావని ముట్టు కుంటే ఒట్టు! ఇంకా నే బతికుంటే నా సంతానం విలవదు. ఆడికి నే జేసిన అన్నేయానికి ఆడి సేతుల్లోనే నే చచ్చిపోవాల! మాావకి నేనీ మాట జెప్పినా నమ్మడు. ఆడి సేతికి కొడవలిచ్చినా నన్ను నరకడు! ఆడి సేతుల్లోనే నే జచ్చిపోవాల! అందుకే ఇయాల బయల్దేరుతున్నాను. ఈ సంగతాడికెలా సెప్తావో

# రత్తమ్మ కళ్లు

(15 వ పేజీ తరువాయి)

ఈ పని నువ్వేలా చేయిత్తావో అంతా నువ్వే దిక్కు!''

ఎవరో వస్తున్న అలజడి విని అక్కణ్ణించి లేచింది రత్తమ్మ!

పొలంగట్టు దాటుకుంటూ గబగబా రైలుగేటు వైపు నడిచింది! రైలుపట్టాలమ్మటేదో బండి వచ్చేస్తున్నట్టు కనిపించింది! 'అరెరే! ఆపిసం అయిపోయింది!' అనుకుంది. కాని, అది మెయిలుకోచీ గాదు! 'అమ్మయ్య!' అనుకుని గుండెలమీద చెయ్యి వేసుకుంది!

* * *

నాలుగు గంటలకోచీ రెండు గంటల లేటుతో గొల్లప్రోలుస్టేషను వదిలింది. రత్తి చూస్తూండగానే ఇంజన్లోంచి దుర్గాడగేటులో దిగి ఆమెని సంతోష పెట్టాలని రంగన్న ఇంజనెక్కేడేగాని, గొల్లప్రోలు స్టేషన్లో చిన్నిగాడు చెప్పిన మాటలు నెమరేసు కుంటూంటే ఇంజన్లో వేడికంటే అతని రక్తంలో వేడి ఎక్కువయిపోతూంది!

'ఆ యేలరాత్రి ఆ మేస్త్రీగాడింటికే యెల్లిందన్న మాట! పక్కింటి బుల్లెమ్మగారింటికి పిల్లాడి పాల కోసం ఎల్లేనని అబద్ధ వాడింది. ఎంత నీచకాని కెల్లింది? గేటులో దిగుతూనే నలుగురూ సూత్తుండగా కొప్పట్టు కీడిచి ఇంజనుకింద దాని బుర్రెట్టాల!! ఆ మేస్త్రీగాడికేం, ఎందర్నన్నా సూత్తాడు! దీనికి బుద్ధుండక్కర్లేదూ?'

''ఏమిటోయ్ రంగన్న! ఇంజన్లో వేడెక్కువగా ఉందా?'' చిన్న డ్రైవరు మాటలు విని రంగన్న తుళ్లిపడ్డాడు!

సరదాగా ఇంజన్లో కెక్కి రత్తి సూత్తుండగా గేటులో దిగాలని సరదా పడ్డాడు. ఛీ! ఎదవకోరిక!

ఎర్రగున్న పెళ్లాన్నెప్పుడూ నమ్మగూడదు!

''ఏదో తెగాలోచిస్తున్నావేటోయ్ రంగన్న! బండెలా నడపాలో చూస్తున్నావా?'' చాదస్తంగా అడిగాడు ఆ చిన్నడ్రైవరు. అతను కొత్తగా పనిలో చేరేడు. అతని వృత్తిమీద అతనికి గౌరవం! ఉత్సాహంకూడా! వినకపోతే బావుండదని.

''సూత్తన్నానండి! తెలుత్తావుంది!'' అనేశాడు రంగన్న తనకు తెలీకుండానే!

దుర్గాడగేటు దగ్గిరవుతూన్న కొద్దీ రంగన్న రక్తంలో వేడెక్కువౌతూంది!

రంగన్న పరిస్థితి ఏ మాత్రం అర్థం చేసుకోలేక ఆ చిన్నడ్రైవరు ''ఇదిగో! ఈ చక్రం పట్టుకో! గేటు దగ్గిరవుతూంది! బ్రేకు వేయాలన్న మాట!'' అన్నాడు!

అప్రయత్నంగానే చక్రం పట్టుకున్నాడు రంగన్న! దుర్గాడగేటింకా రాలేదు!

ఏదో పెద్ద కేక! ''మాావా!'' అని లాగుంది. సడెన్ బ్రేక్! పెద్ద డ్రైవరు అరిచాడు.

తరవాత కొంతసేపేమయిందో రంగన్నకి తెలీదు!

అతనికి మెలకువ వచ్చేసరికి మాత్రం రైలుబండి ఆఖరిపెట్టెచివర రెండు రైలుపట్టాలనుధ్యా రత్తమ్మ తల రక్తం కక్కుకుంటూ కనిపించింది!

రంగన్న నీరైపోయాడు!



ఆరాధన

చిత్రం—కడార్ల శేషయ్య (హైదరాబాదు)

''నే జేసిన తప్పుకి నువ్వే నన్ను నరకాల!'' అంటూాంది రత్తమ్మబుర్ర!

కళ్లనిండా కాటుకెట్టుకుంది రత్తమ్మ! రత్తమ్మ కళ్లు రెప్ప పడకుండా తనకేసే సూత్తన్నాయి!

'గొల్లపేటోళ్లందర్నీ గాదని నన్నే నువ్వు పెళ్లేడేవని ఆళ్లందరికీ నా మీద యీాసు! ఏడవనీ! ఆళ్లందర్నీ ఏడవనియ్! ఆళ్లేడిసేకొద్దీ నువ్వందంగుండు! నీ కళ్లు నన్నే సూడాల' తనకి పని పోయినన్నాడు రత్తికి సెప్పాడు. రత్తి అలాగే సేసింది! దాని కళ్లెప్పుడూ తననే సూత్తాయి! తనకీ, సంటోడికీ కూడు సూపించి పోయింది రత్తమ్మ! తన కెప్పుడూ రత్తమ్మ కళ్లె గేపకం వత్తాయి! ★



## ఏజంట్లు కావలెను

100% టెరిలిన్ షర్టుముక్కలు, పాంట్ ముక్కలు, చీరెలకు కమిషను లేక రు. 225/- నుంచి రు. 475/-వరకు జీతంమీద ఏజంట్లు కావలెను. షరతులకు, పూర్తి సైజు నిడివి ఉచిత శాంపిలుకు వ్రాయండి.

**SHAKTI AGENCIES (WAP)**
**Qutab Road, Delhi-6.**

## వాయిదాల మీద

సుప్రసిద్ధమైన అఖిల ప్రపంచ జపాన్



మోడల్ టెలివిజన్ టైపు ట్రాన్సిస్టరు ఇపుడు ఇండియాలో వెలసరి రు 15/- ల వాయిదాలలో లభిస్తున్నది సంగీతమును ఫోటోతో పాటు ఆనందించండి

**TRANSISTOR CENTRE (India)**
**P.B. 123 (WAP) New Delhi-1.**